## తల్లిపాలతో పెరగనున్న రోగనిరోధక శక్తి

**మేడ్చల్, ఆగస్టు 1. ప్రభాతవార్త :** తల్లిపాలు శ్రేష్ఠమైనవని, ప్రతి తల్లి తమ పిల్లలకు తల్లిపాలు అందించాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ వార్డు కౌన్సిలర్ హంస కృష్ణగౌడ్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధి కండ్లకోయ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యమైన వని, తల్లిపాల వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని అన్నారు. 6 నెలల పిల్లల వరకు తల్లి పాలు అందించాలని కోరారు. అంగన్‌వాడి టీచర్లు సుధారాణి, లత, ప్రవీణ, తల్లులు పాల్గొన్నారు.



కండ్లకోయలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## రికవరీ ఫోన్లు బాధితులకు అందజేత

**కేశంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని మిస్సయిన నాలుగు ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి గురువారం కేశంపేట పోలీస్ స్టేషన్‌లో బాధితులకు తిరిగి ఎవరి ఫోన్లను వారికి ఇవ్వడం జరిగిందని కేశంపేట ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. పోయిన ఫోన్లను రికవరీ చేసి బాధితుల కు అందించినందుకు బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కానిస్టేబుల్ అశోక్‌రెడ్డి రమాదేవి పాల్గొన్నారు.





టిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**వికారాబాద్ రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మహిళా ప్రజాప్రతినిధుల పట్ల సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గురువారం సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని గురువారం పోలీసులు అడ్డుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షుడు రామ్‌రెడ్డి నేతృత్వంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి నాయకులు దేవదాస్ ధరూర్ మాజీ వైస్ ఎంపిపి విజయ నాయక్ నాయకులు అశోక్ వై సత్యనారాయణ తదితరులు దహనం చేయడానికి ప్రయత్నించగా వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో టిఆర్ఎస్ నాయకులను అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ సుందరి గాండ్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల విశిష్టతను చాటి చెప్పాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త



తల్లిపాల ప్రాముఖ్యతను చాటే పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త, పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

తల్లిపాల విశిష్టతను, ప్రయోజనాలను ప్రాముఖ్యతను విస్తృత స్థాయిలో తెలియజేయాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త మాట్లాడుతూ ఒక తల్లి తన బిడ్డకు ఇవ్వగల మొదటి కానుక తల్లిపాలు అని గుర్తు చేశారు. మొదటి ఆరునెలల వరకు పుట్టిన పిల్లలకు కేవలం తల్లిపాలే సంపూర్ణ ఆహారం అని సంపూర్ణ ఆరోగ్యంకు దోహదపడుతుందని అని ఆమె అన్నారు. సి-సెక్షన్ ద్వారా పుట్టిన శిశువు మనుగడకు తల్లిపాలు పట్టించటం తప్పనిసరి అని ఆమె అన్నారు. 2024ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకుని తల్లి పాల ప్రాముఖ్యతను చాటే పోస్టర్‌ను అదనపు కలెక్టర్ రాధికాగుప్త ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథస్వామి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, జిల్లాకు సంబంధించిన సిడిపిఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5 నుంచి స్వచ్ఛదనం-పచ్చదనం

### జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త



కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త, పాల్గొన్న పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5నుంచి 9వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగ చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పిలుపునిచ్చారు. గురువారం నగరం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త పాల్గొన్నారు. ఈ నెల 5నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం, పచ్చదనం, పారిశుద్య నిర్వాహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని తీసుకుంటున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్లకు సిఎస్ సూచించారు. 5న గ్రామాల్లో, పట్టణాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, 6న త్రాగునీటి సరఫరా,ఇంకుడు గుంతల నిర్మాణం, 7న మురికి కాలువలను, నీటి నిల్వల ప్రాంతాలను శుభ్రం చేయటం, గుంతలను పూడ్చటం, 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, 9న డ్రైడే ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయటం వంటి కార్యక్రమాలను చేపట్టాలని ఆమె సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌నగర్‌లో యువతి అదృశ్యం

**ఘట్‌కేసర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దుకాణం వద్దకు వెళ్లి ఓబాలిక అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్‌నగర్‌కు చెందిన ముక్ర శ్లోక (17) జూలై 31న సాయంత్రం 6 గంటలకు దుకాణంకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లింది. రాత్రి వరకు రాకపోవడంతో ఆమె కోసం కుటుంబసభ్యులు అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో యువతీ పెద్ద నాన్న గురువారం ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శ్లోక ఫిట్స్ వ్యాధితో బాధపడుతుండేదని తెలియజేశారు. ఈమేరకు బాలిక మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

# సుప్రీంతీర్పు ఎస్సీ వర్గీకరణకు మార్గం

### ఎంఆర్‌పిఎస్ నాయకుల సంబరాలు
### పిఎం మోదీ, మందకృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం



శామీర్‌పేటలో ఎంఆర్‌పిఎస్ నాయకులు వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జిల్లా, మండలాల ఎంఆర్‌పిఎస్ నాయకులు

**శామీర్‌పేట, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇవ్వటంతో ఎంఆర్‌పిఎస్ నాయకులతో పాటు ఎస్సీ మాదిగ సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగ అన్ని మండలాల్లోనూ ఎస్సీ మాదిగ సామాజికవర్గ నాయకుల్లో, ఎంఆర్‌పిఎస్ నాయకుల్లోనూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగ తీర్పు రావటంతో హర్షం వ్యక్తం అయింది. గురువారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండల కేంద్రాల్లో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉద్యమనాయకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు,ఆ సామాజిక ప్రజలు హర్షం వ్యక్తం చేసి పాలాభిషేకం చేశారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు స్వీట్స్ పంచుకుని టపాసులు కాల్చి సంబరాలు జరుపుకుని సంతోషం వ్యక్తం చేశారు. మాదిగల 30సంవత్సరాల పోరాటం ఫలించిందని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌చార్జి కేశపాగ రాంచందర్‌మాదిగ, పలువురు నాయకులు పలువురు పేర్కొన్నారు. 11మందితో ఉద్యమం కోసం ఏర్పడిన ఎంఆర్‌పిఎస్ లక్ష్యసాధన దిశగా కొనసాగిందని, ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటాలను చేసిందని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడ ఎస్సీ వర్గీకరణను చేసే బాధ్యతలను అమలుకు సూచించిందని నాయకులు పేర్కొన్నారు. ఎంఆర్‌పిఎస్ రథసారధి మంద కృష్ణమాదిగ చేసిన పోరాటంకు ఫలితం దక్కిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. శామీర్‌పేట మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు, ఎస్సీ సామాజిక వర్గ నాయకులు,కార్యకర్తలు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆ తరువాత స్వీట్స్ పంచుకుని టపాసులు కొట్టి సంబరాలు జరుపుకున్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులుగ ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసి ఫలితాలను పొందటం జరిగిందని ఎంఆర్‌పిఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రమైన శామీర్‌పేటలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగ తీర్పును ఇవ్వటంతో వారు సంబరాలను ఘనంగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌చార్జి కేశపాగ రాంచందర్‌మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షులు బచ్చలకూర స్వామిమాదిగ, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బంగారుగల్ల శంకర్‌మాదిగ, ఎంఆర్‌పిఎస్ నాయకులు గ్యార జహంగీర్, ఎ.చంద్రశేఖర్, మేడి పెద్దస్వామి, మేడి చిన్నస్వామి, తుంకి బిక్షపతి, తాడెం కుమార్, బొడిగే ఇస్తారి, పలువురు నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ మాదిగ సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణకు సిఎం రేవంత్‌రెడ్డి కూడ కట్టుబడి ఉన్నట్లు ప్రకటించటం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు తుంకి బిక్షపతి హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి తెలుపటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశా రు. అదే విధంగ ఎంఆర్‌పిఎస్ నాయకులు మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగ సుప్రీంకోర్టు తీర్పును ఇవ్వటంతో ఎంఆర్‌పిఎస్ నాయకులు, ఎస్సీ సామాజికవర్గ పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేసి మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్స్ పంచుకుని, టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు నల్ల కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు నాగరాజు, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల నర్సింలు, కేశ్వాపూర్ మాజీ సర్పంచు ఇస్తారి, అద్రాస్‌పల్లి శ్రీశైలం గిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మందకృష్ణ మాదిగ పోరాటానికి ఫలితం దక్కింది

**మేడ్చల్, ఆగస్టు 1. ప్రభాతవార్త :** మందకృష్ణ మాదిగ పోరాటానికి దక్కిన ఫలిత మే సుప్రీంకోర్టు తీర్పని ఎమ్మార్పీఎస్ నాయకుడు భానుచందర్ అన్నాడు. గుండ్లపోచంపల్లిలో గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరమని, మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల పోరాటానికి ఫలితం దక్కిందని అన్నాడు. ఎడతెరపి లేకుండా ఎన్నిఅడ్డంకులు వచ్చినా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాన్ని ఆపలేదన్నాడు. ఉద్యమంతోనే నేడు వర్గీకరణకు అనుకూల తీర్పు వచ్చిందన్నారు. ఎబిసిడి వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశాడు.

### ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**యాచారం ఆగస్టు 1,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…గత ముప్పై సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం చేసిన మంద కృష్ణ మాదిగ నేడు ఆది సాధించారని తెలిపారు. అసాధ్యం కానీ అంశాన్ని సుసాధ్యం చేసి చూపించిన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల యాదిగిరి రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జంగయ్య గౌడ్,మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు నర్సింహా,బిజెవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతి కుమార్,బిజెవైఎం జిల్లా నాయకులు గోరిగే బీరప్ప,మేకం ఐలేష్,బిజెపి మండల ఉపాధ్యక్షుడు దేవరకొండ ఈశ్వర్,పత్తి రాజు,కార్యదర్శి నారి మల్ల రమేష్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గడ్డం దయాకర్, ప్రధాన కార్యదర్శి నల్లోల వెంకటేష్,బిజెవైఎం యువ నాయకులు,శివ,తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు



అంబేద్కర్ విగ్రహం వద్ద స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మేడ్చల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

### తలకొండపల్లిలో అంబేద్కర్‌కు పాలాభిషేకం

**తలకొండపల్లి, ఆగస్టు 1. ప్రభాతవార్త :** షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశంపై తుది తీర్పు వెలుపరించిన దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలభిషేకం చేసి టపాసులు పేల్చి సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య పోతుగంటి కృష్ణ మాదిగ ఎమార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ మాదిగ కుమార్ విజయ్‌రాజు ఆశ్వయాదయ్య నారాయణ రాజు శేఖర్ సురేష్ యాదయ్య మాజీ ఉపసర్పంచు జహంగీర్, కొల్తూర్ మాజీ సర్పంచు శిల్పయాదగిరి, నాయకులు నవీన్, మాదిగసేన రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి విజయ్, పి.ఎల్లం, కె.నరేశ్, నర్సింలు, ఇరుమయ్య, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

### అంకుశాపూర్‌లో సంబరాలు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టులో ఏడుగురు సభ్యుల ధర్మాసనం షెడ్యూల కులాల షెడ్యూల తెగల ఏబీసీడీ వర్గీకరణకు సాను కూలంగా గురువారం తీర్పు ఇచ్చినందుకు మండలంలోని అంకుశాపూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు స్వీట్లు పంచుకుని సంబంరాలు జరుపుకున్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ ఎమ్మార్పీఎస్ నాయకుడు కప్పరగల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్, జగ్‌జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలువేసి కార్యకర్తలు స్వీట్లు పంచుకుని సంబంరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణ, నర్సింగ్‌రావు, దశరథ తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

**మేడ్చల్, ఆగస్టు 1. ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకు సానుకూల తీర్పు రావడంతో మేడ్చల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రమానికి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాదనకై 30 సంవత్సరాలుగా మాదిగ దండోరా ఉద్యమం చేసిందని ఈ సందర్భంగా పలువురు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్ వై అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా యువసేన అధ్యక్షుడు పరుశురాం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాల నర్సింహ, జిల్లా కార్యదర్శి శివకుమార్, మాజీ మండల అధ్యక్షులు ప్రభాకర్, యాదయ్య, నాయకులు బాలకృష్ణ, రామకృష్ణ, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, భానుచందర్, మహేష్, నర్సింగ్, రవి, భుజంగరావు, విజయ్‌రావు, పద్మారావు, బాబు, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### వర్గీకరణను ఆమోదించిన సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు
#### షాబాద్ దర్శన్ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యుడు

**మొయినాబాద్, ఆగస్టు1,ప్రభాతవార్త :** మూడు దశాబ్దాలుగా మాదిగ మాదిగ ఉపకులాల పోరాట ఫలితమే నేడు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పుని నాటి నుంచి కాంగ్రెస్పార్టీ ఏబిసిడి వర్గీకరణకు మద్దతుండమే కాకుండా సుప్రీంకోర్డులో కాంగ్రెస్ పార్టీ తరపున వర్గీకరణ కోసం బలమైన వాదన వినిపించినందుకే నేడు సుప్రీంకోర్టుధర్మాసనం మాదిగల కల నెరవేర్చేదిశగా ఆయా రాష్ట్రాలకు ఏబిసిడి వర్గీకరణపై నిర్ణయం తీసుకునే హక్కును కల్పించినందుకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాత్మ తీర్పును స్వాగతించి తెలంగాణలో వెంటనే అమలు చేస్తామని గంటలోపు వర్గీకరణకు ఆమోదించిన సిఎం రేవంత్‌రెడ్డికి మొయినాబాద్ మండలంలోని షాబాద్ దర్శన్ టిపిసిసి సభ్యుడు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ మూడు దశాబ్దాల పోరాటానికి ఈనాడు ఫలితం దక్కిందని దేశంలో ఉన్న ప్రతి మాదిగ యొక్క ఆవేదనను భుజాల మీద వేసుకుని ఇన్నాళ్లు పోరాటం చేసిన మందకృష్ణమాదిగకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి సిఎం రేవంత్‌రెడ్డికి నాయకులకు మంత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

# స్థానికం తర్వాతే నామినేటెడ్ భర్తీలు

### ఆశావాహులకు తప్పని నిరీక్షణ
### భర్తీకి అడ్డుగా స్థానిక సంస్థల ఎన్నికలు
### వచ్చే జూన్ తరువాతే నియామకాలు



ఆమనగల్లు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డు

**ఆమనగల్లు, ఆగస్టు01, ప్రభాతవార్త:** నామినేటెడ్ పోస్టుల భర్తీకీ స్థానిక సంస్థల ఎన్నికలు అడ్డుగా నిలిచే పరిస్థితి కనిపిస్తుంది. పంచాయతీ, మండల పరిషత్, మున్సిపాలిటీ ఎన్నికలు వెనువెంటనే రానుండడంతో నామినేటెడ్ పోస్టుల భర్తీపై మరికొంతకాలం అనిశ్చితి నెలకొనేలా ఉంది. ప్రభుత్వం ఈఏడాది చివరిలోపు పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికలను పూర్తి చేసేందుకు కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తుంది. ఆతరువాత జనవరిలో ప్రస్తుత మున్సిపాలిటీ పాలకవర్గాల పదవికాలం ముగుస్తుంది. ఆఎన్నికల ప్రక్రియను కూడా పూర్తి చేసిన తరువాతనే నామినేటెట్ పోస్టుల భర్తీకీ ప్రభుత్వం పచ్చజెండా ఊపే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. సకాలంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రస్తుతం పంచాయతీ, మండల పరిషత్‌ల పాలనలు ప్రత్యేకాధికారుల చేతుల్లో ఉన్నాయి. ఇది ప్రభుత్వంపై ప్రతికూల పరిస్థితులు ప్రభావం చూపే అవకాశాలు ఉంటాయి. దీంతో స్థానిక ఎన్నికలను త్వరతగతిన పూర్తి చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు అధికార పార్టీలో వినికిడి. కాగా కల్వకుర్తి నియోజకవర్గంలో కల్వకుర్తి, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉన్నాయి. వీటికి అధికార పార్టీకి చెందిన నేతలతో పాలకవర్గ కమిటీలను నియమిస్తుంటారు. ఈకమిటీలో ప్రధానమైన చైర్మన్ పదవులను పొందేందుకు క్రియాశీలక సీనియర్ నేతలు పోటీపడుతుంటారు. చైర్మన్ పదవులతోపాటు పాలకవర్గం సభ్యుల స్థానాలపై కూడా చాలా మంది ఆశలు పెట్టుకున్నారు. ముందుగా స్థానిక ఎన్నికలను పూర్తి చేసిన తరువాతనే నామినేటెడ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం వెళ్ళుతుందనే సమాచారంతో ఆశావాహులకు మరికొంతకాలం నిరీక్షణ తప్పేట్టు లేదు. చైర్మన్ పోస్టుపై ఆశలు పెట్టుకున్న నేతలు ఎమ్మెల్యే ప్రసన్నం కోసం అంటిపెట్టుకుని తిరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు

### ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి



బెల్లం పానకంను పారబోస్తున్న దృశ్యం

**పెద్దేముల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నాటు సార విక్రయించిన, తయారు చేసిన కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. నాటుసారాయి నిర్మూలనలో భాగంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ బాస్కర్‌గౌడ్ ఆదేశానుసారం ఏఈఎస్‌శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో తాండూరు, మోమిన్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌ల సిబ్బంది ఉమ్మడిగా గురువారం పెద్దేముల్ మండలంలోని రచ్చకట్టతాండా, పాషపూర్ తాండా, తట్టెపల్లితాండాలో జరిపిన దాడులలో రాథోడ్ శాంతిబాయి అనే వ్యక్తిపై కేసునమోదు చేశారు. నలుగురు అనుమానితులైన రాథోడ్‌రమేష్, రాథోడ్ సక్కుబాయి, రాథోడ్ కిర్యానాయక్, ముడావత్ లక్ష్మన్‌లను పెద్దేముల్ తహసిల్దార్ కిషన్ ఎదుట బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఇట్టి దాడులలో 2 లీటర్ల నాటుసార, 50 లీటర్ల బెల్లం పానకం, 10 కిలోల నల్లబెల్లను సీజ్ చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా తాండూరు ఎక్సైజ్ సిఐబాలగంగాధర్ మాట్లాడుతూ నాటు సారాయి తాగడం వల్ల ఎన్నో అనర్థాలు జరిగి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని అన్నారు. నాటు సారఅమ్మిన,తయారు చేసిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ ఎస్ఐ నిజాముద్దిన్, సిబ్బంది భీమయ్య,సుల్తాన్, మహేష్, కిషోర్, మోమిన్‌పేట్ సిఐ సహదేవుడు, ఎస్ఐ రేఖ, సిబ్బంది నర్సిములు, జ్ఞానేశ్వర్, ఎలిషారాణి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలు మున్సిపాల్టీల్లో విలీనం?

### అయోమయంలో ఆశావహులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లా పరిధిలోని ఓఆర్ఆర్ లోపల,బయట సమీపంగ ఉన్న కొన్ని గ్రామపంచాయతీలు సమీప మున్సిపాల్టీల్లో విలీనం చేసేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వం తీసుకోవటంతో సర్పంచు పదవిలకు పోటీ చేయాలనుకున్న ఆశావహులకు బ్రేక్ వేసినట్లు అయిందని చెప్పవచ్చు. మేడ్చల్ జిల్లాలో 61 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ దాదాపు 22 గ్రామపంచాయతీలను సమీప మున్సిపాల్టీల్లో విలీనం చేసేందుకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ల, పంచాయతీ కార్యదర్శుల ద్వారా ప్రతిపాదనలు ప్రభుత్వానికి వెళ్లినట్లు అధికారుల నుంచి సమాచారం. త్వరలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని అనుకున్న సమయంలో ఓఆర్ఆర్ లోపల,బయట సమీపంగ ఉన్న గ్రామాలను మున్సిపాల్టీల్లో విలీనం చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలియటంతో దీంతో రాజకీయ నాయకుల్లో అయోమయం నెలకొందని చెప్పవచ్చు. ఆ మున్సిపాల్టీలు కూడ వచ్చె ఏడాదిలో జిహెచ్ఎంసిలో విలీనం చేస్తున్నట్లు దానిలో కొన్ని గ్రామపంచాయతీలను విలీనం చేయటం వల్ల పలువురి రాజకీయ భవిషత్ ఆగమ్మగోచరంగ మారిందని పలువురు అయోమయంలో పడినట్లు చెప్పవచ్చు. ఇక మేడ్చల్ జిల్లాలోని ఏదులాబాద్, మాదాపూర్, కీసర, రాంపల్లిదాయర, యాద్గార్‌పల్లి, చీర్యాల, బాబగూడ, బొమ్మరాసిపేట్, శామీర్‌పేట, రాయిలాపూర్, పూడురు, గౌడవెల్లి, మునీరాబాద్, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి, కరేంగూడ, గోధుమకుంట, చౌదరిగూడ, వెంకటాపూర్, కాచవానిసింగారం. ప్రతాపసింగారం. కొర్రెముల గ్రామ పంచాయతీలు ఆయా సమీప మున్సిపాల్టీల్లో విలీనం చేయటానికి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నట్లు దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహుల్లో అయోమయం నెలకొంది. గత ఫిబ్రవరిలోనే గ్రామపంచాయతీల సర్పంచు,ఉపసర్పంచు, వార్డుసభ్యుల ఐదేళ్ల పదవీకాలం ముగియటంతో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతుంది. త్వరలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని ఊహిస్తున్న తరుణంలో ఓఆర్ఆర్ లోపల, బయట సమీప గ్రామాలను పరిసర సమీపంలో ఉన్న మున్సిపాల్టీల్లో విలీనం చేయటానికి గ్రామపంచాయతీల నుంచి ప్రతిపాదనలు పంచాయతీ కార్యదర్శుల ద్వారా స్వీకరించటం రాజకీయంగ చర్చనీయాంశంగ మారింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచు పదవిలకు పోటీ చేయాలని కలలు కన్న ఆశావహులకు ప్రభుత్వం నిరాశలో ముంచిందని పలువురు రాజకీయ నాయకులు భావిస్తున్నారు. అయితే మరి కొన్ని గ్రామపంచాతీలను కొత్తగా మున్సిపాల్టీలుగా ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. విలీనం కానున్న పంచాయతీల వారు ఇక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాల్సి న పరిస్థితి తప్పనిసరి అని చెప్పవచ్చు. జిల్లాలో కొన్ని గ్రామపంచాయతీలు మాత్రమే ఉండనుండటంతో మరీ ఇక మేడ్చల్ జిల్లా పరిషత్, మండల పరిషత్‌లు, గ్రామపంచాయతీల వ్యవస్థా ఉంటుందా లేదా అనేది ప్రశ్నార్థకంగ మారి రాజకీయవర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. మరీ ప్రభుత్వం రానున్న రోజుల్లో ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ప్రశ్నార్ధకంగ మారిందని చెప్పవచ్చు. మేడ్చల్ జిల్లా అర్బన్,గ్రామీణ ప్రాంతం కలిసి ఉండటంతో పంచాయతీ,మున్సిపాల్టీ వ్యవస్థలతో అయోమయం నెలకొందని చెప్పవచ్చు.



బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్‌చారిని సన్మానిస్తున్న కారోబార్ శ్రీనునాయక్

## శ్రీనయ్య మీసేవలు మరువలేమయ్య !

### బదిలీపై వెళ్లిన కార్యదర్శిని సన్మానించిన సిబ్బంది

**నందిగామ, ఆగస్టు 1, ప్రభాతవార్త** నందిగామ మండలం చాకలిదని గుట్ట తాండ గ్రామపంచాయతీలో గత ఐదున్నర ఏళ్లుగా కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన కే శ్రీనివాస్ చారిని గురువారం ఘనంగా సన్మానించారు. పంచాయతీ కారోబార్ జటావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ చారిని పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. కరోనా లాక్‌డౌన్ విపత్కర సమయ ంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించి అటు ప్రజల ఇటు ఉన్నతాధికారుల మన్ననలను పొందారు. కొత్తగా ఏర్పడిన చాకలిదని గుట్ట తండాలో మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ అండదండలతో అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసిమంచి పేరు తెచ్చుకున్నారు. సిసితాం డకు కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి ఎం రవీందర్‌ను సిబ్బంది పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో పి దీప్లా జే రాందా స్ ఎం కిష్టయ్య అంగన్‌వాడీ టీచర్ చందన ఆశా వర్కర్ మహేశ్వరి బాలమ్మ వీరాచారి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి క్షమాపణ చెప్పాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి



అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు

**ధారూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త** తాజా మాజీ మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి క్షమాపన చెప్పాలని బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి వెంటనే బిఆర్ఎస్ మహిళలకు ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ సమావేశాలు ఎంతో హుందాగా కేసిఆర్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్షంగా మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము తప్పా మందబలంతో కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న ఈ దురహంకారాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి చంద్రమౌళి జైపాల్‌రెడ్డి చెన్నయ్య యాత్రగౌడ్ రాములు అశోక్ వెంకట్రామిరెడ్డి మహేష్ యాదయ్య వెంకటయ్య మహేష్ రవి నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధే లక్ష్యం

### గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కరీమ్



గ్రామసభలో పాల్గొన్న ప్రత్యేక అధికారి కరీం ఎఫ్ఏ వెంకటయ్య

**కుల్కచర్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త** గ్రామపంచాయతీ అభివద్దే లక్ష్యంగా గ్రామ సమస్యల పరిష్కారమే పరమావది అని పీరంపల్లి గ్రామ ప్రత్యేక అధికారి ఎంఏ కరీమ్ అన్నారు. గురువారం పీరంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయిన తరువాత ప్రత్యేక అధికారుల పాలనలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఇక ముందు కూడా గ్రామ ప్రజల సహకారంతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అంద రూ పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే ఆశ వర్కర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. శాఖ లవారీగా ఉద్యోగులు వారు చేస్తున్న కార్యక్రమాల పురోగతి గురించి గ్రామసభకు వివరించారు. గ్రామస్తులు లేవనెత్తిన సందేహాలను సమస్య లువిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం సంజీవ్ కుమార్ టిఏ నరేష్ ఏఈవో ఎఫ్ఏ వెంకటయ్య గ్రామ పెద్దలు అంగన్‌వాడీ టీచర్ ఆశా కార్యకర్తలు వివివో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన, కొత్తగా వచ్చిన గ్రామపంచాయతీ కార్యదర్శులకు సన్మానం



**తలకొండపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త** దేవుని పడకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి కడ్తాల్ మం దలం కార్కల్ పహాడ్‌కు బదిలీ అయిన జంగయ్యను మొయినాబాద్ మండలం మేడిపల్లి నుంచి కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శిమురళీని ఆగ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గురువారం సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడైనా అతున్యత సేవలు అంధించి ప్రజల మెప్పు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీ కృష్ణయ్య భిక్షపతి శ్రీను రమేష్ ఆంజనేయులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీటీఏ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఘట్‌కేసర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నారపల్లి, చౌదరిగూడ, టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎన్‌సీటీఏ) నూతన కార్యవర్గం ఎన్నిక అయ్యింది. సీనియర్ గౌరవ సలహాదారులు-వ్యవస్థాపక అధ్యక్షులు తొంట సత్యనారాయణ, మాజీ కార్యదర్శి మైలారం సత్తయ్య, మాజీ ఉపాధ్యక్షులు ఆనంద్‌రెడ్డి తదితరులు సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా వనం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎర్రబెల్లి నాగమల్లు, ముక్కెర్ల లక్ష్మి, ప్రధానకార్యదర్శిగా రాళ్లబండి కిరణ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా దొడ్డి రవి, పి. శివనారాయణ, కోశాధికారిగా తొంట కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నోముల రాములు, భాగ్యలక్ష్మి, గౌరవ సలహాదారులుగా తొంట సత్యనారాయణ, పాలడుగు రవీందర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, భానుప్రసాద్, శ్రావణ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. చౌదరిగూడ, కొర్రెముల, జోడిమెట్ల, వెంకటాపూర్‌లో నివాసం ఉండే టీచర్స్‌తో ఐక్యత సహకారం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పరపతి సంఘం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మాజ అధ్యక్షులు పాలడుగు రవీందర్‌రెడ్డి 115 గజాల స్థలం చౌదరిగూడలో సంఘ భవన నిర్మాణానికి విరాళంగా ఆయనను సన్మానించారు.



ఎంపీఓ రవీందర్ దంపతులను సన్మానిస్తున్న మండల మాజీ సర్పంచులు

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**దౌల్తాబాద్, ఆగస్టు 01, ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల పంచాయితీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వారాల రవీందర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని గురువారంరోజు మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మిచెన్నకేశవ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపీఓ రవీందర్ దంపతులను మండల మాజీ సర్పంచులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ... విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందించే ఉద్యోగులకు సమాజంలో ఎల్లప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని, తనకు కేటాయించిన విధుల పట్ల ఎంతో నిబద్ధతో పని చేశారని, గత 33 సంవత్సరాల నుండి విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండలంలోని వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా అంకిత స్వచ్ఛంద సంస్థ



విద్యార్థులు బ్యాగులు అందజేస్తున్న దృశ్యం

**చౌడపూర్ ఆగస్టు1, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిట్లు, బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి హాబిబ్ అహ్మద్ అన్నారు. గురువారం చౌడపూర్ మండల పరిధిలోని మరికల్, బంగ్రం పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలల్లో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రీన్ సోల్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా కిట్స్(బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు)పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా ఎంఈఓ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు అండగా అంకిత స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, జిహెచ్ఎం సర్వమంగళం, ప్రధానోపాధ్యాయులు నారాయణ, సత్యనారాయణ, ఉపాధ్యాయులు మంజులా, అపర్ణ, అయూబ్ ఖాన్, సిఆర్‌పి విజయ్, సంస్థ కో ఆర్డినేటర్ రవి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**శామీర్‌పేట, ఆగస్టు 1, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపాల్టీకి చెందిన బాధితుడు మహేందర్‌రెడ్డికి ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్‌ఫండ్ 60 వేల రూపాయలు మంజూరు కావటంతో ఆ చెక్కును తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు అందజేశారు. గురువారం శామీర్‌పేట మండలం తూం కుంట మున్సిపాల్టీకి చెందిన బాధితులు మహేందర్‌రెడ్డికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంగ సిఎం రిలీఫ్‌ఫండ్ 60వేల రూపాయలు మంజూరు కావటంతో చెక్కును ఆయన ఆఫీస్‌లో చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు అం దజేశారు. ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



మహేందర్‌రెడ్డికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన కె. రాజేశ్వర్‌రావు

## సెక్యూరిటీ కార్మికులను తొలగించే ప్రక్రియను విరమించుకోవాలి: ఏఐటీయూసీ



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులతో పాటు కార్మికులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 1, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్‌లో గత 20 యేండ్లుగా సెక్యూరిటీగార్డులుగా పనిచేస్తున్న 70 మంది కార్మికులను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ టౌన్‌షిప్ ప్రధాన రహదారిపై కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సంస్కృతి టౌన్‌షిప్‌లో గత 20 సంవత్సరాలుగా స్థానిక చుట్టూ ప్రక్కలకు చెందిన వారు సెక్యూరిటీ గార్డులు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. దాదాపు 70 మందికి పైగా సెక్యూరిటీలుగా పనిచేస్తున్నవారిని కాదని ప్రైవేటు ఎజెన్సీకి సెక్యూరిటీ వ్యవస్థను అప్పగించి కొత్తగా ఇద్దరు గార్డులను నియమించడాన్ని తీవ్రంగా వ్యతికేస్తున్నట్లు రాష్ట్ర నాయకులు జయచంద్ర అన్నారు. సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ వారు కార్మికుల పొట్టగొట్టడం సరియైం దికాదని అన్నారు. కార్మికులతో పనిచేయించుకుంటూ కనీసా వేతనాలు ఇవ్వక పోగా చట్టారీత్యా చెందాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ వంటివి వర్తింపజేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. టౌన్‌షిప్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీగార్డులను తొలగించే ఆలోచనను అసోసియేషన్ సభ్యులు విరమించుకోవాలని ఏఐటీ యూసీ నాయకులు, కార్మికులు డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. హరినాథరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్, నాయకులు రమేశ్, మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, కార్మికులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు అన్యాయం తగదు

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సచంద్రయ్య

**కొడంగల్, ఆగష్టు 1ప్రభాతవార్త** మధ్యాహ్న భోజన కార్మికులకు అన్యాయం చేయాలనే ప్రయత్నిస్తే సహించేది లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించి హరే రామ హరే కృష్ణ అనే స్వచ్ఛంధ సంస్థ ఫౌండేషన్ తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు టిఫిను మధ్యాహ్న భోజనేం పేరుతో మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టగొట్టలనే ప్రభుత్వ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా విద్యార్ధులకు భోజరనం వడ్డిస్తున్నారని, గతంలో కూడా అక్షయపాత్ర అనే స్వచ్ఛంధ సంస్థ వచ్చి మళ్ళీ వెళ్ళిపోవడం జరిగిందని గుర్తు చేశారు. హరే రామ హరే కృష్ణ అనే స్వచ్ఛంధ సంస్థ మిడే మిల్స్ ప్రయోగం కొడంగల్ తాలూకాలో ప్రయోగం చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పడం తీవ్రమైన అన్యాయమన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, మధ్యాహ్న భోజన కార్మికులు వెంకట్ లత, లక్ష్మీ, వెంకటమ్మ, సరిత, లావణ్య, జయమ్మ పాల్గొన్నారు.



కొడంగల్‌లో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు



ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మహిళా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెడితే సహించేది లేదు

### మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

**షాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** మహిళలను గౌరవించాలనే సంప్రదాయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పాటించడం లేదని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని, తిరగబడిన వారిపై కక్ష్య సాధింపు ధోరణికి పాల్పడుతున్నారని మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ హోంశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితర మహిళా ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యాలకు



బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

నిరసనగా మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో షాద్‌నగర్=కంది లింక్ హైవేపై బీఆర్ఎస్ ధర్నా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం మహిళలను అవమానపరిచేలా వ్యాఖ్యానించడం సబబు కాదని, సబితాఇంద్రారెడ్డి తదితరులు సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సబితాఇంద్రారెడ్డి లాంటి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు టార్గెట్ చేసి భయపెట్టేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీని ఎలాగైన భూస్థాపితం చేయాలని కుటిలమైన ఆలోచనతో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇలాంటి చర్యలకు పాల్పందుతుందన్నారు. ఇలాంటి చర్యలపై ప్రజలు తిరగబడతార న్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల మనుగడ ఎంతో అవసర మన్నారు. ముంబై=బెంగళూర్ లింక్ హైవేపై చేసిన ధర్నాతో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో సీఐ తదితరులు జోక్యం చేసుకుని బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని వదిలేశారు. ఈకార్య క్రమంలో సహకార సంఘం చైర్మెన్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, సీనియర్ నాయకులు జడల రాజేందర్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రామ్, మాజీ సర్పంచులు, సహకార సంఘం డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్షలాటివి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** మహిళలు ,పిల్లలు దివ్యాంగులు మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని వెంకటేశ్వరమ్మ పాల్గొని మాట్లాడుతూ...తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు నెల ఒకటి నుంచి ఏడు వరకు ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు జరుపుతామని ,తల్లిపాలు బిడ్డ పుట్టిన గంట లోపల తాగించాలి, బిడ్డకు తల్లిపాలు శ్రీరామ రక్షలాంటిదని ఇది తాగించడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతందని అలాగే తల్లిబిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని తల్లిపాల 1107 అంగన్‌వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాల గురించి తెలపడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ,శాలిని, ఎఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్ మనోహర్, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గ్లైపోసాట్ పట్టివేత



నిషేధిత గడ్డి మందులు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసాట్ (గ్లైసిన్) గడ్డి మందు విక్రస్తున్నారనే పక్కా సమాచారంతో గురువారం వికారాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక పోలీస్ అధికారులతో కలిసి దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో వికారాబాద్‌లోని లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపులో సుమారు 86 వేల రూపాయల విలువైన 135 లీటర్లు, గుల్ షాన్ బ్రదర్స్ షాపులో సుమారు 25 వేల రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత గ్లైపోసాట్ (గ్లైసిన్)స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి షాపు యజమానులపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇంచార్జీ ఇన్స్‌పెక్టర్ వెంకటేశం, తెలిపారు.

## రైతు సంక్షేమమే సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

### మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్

**పెద్దేముల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. రైతులకు రూ. 2 లక్షలరుణమాఫీని చేసినందున గురువారం పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డి అధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు వాగ్దానం చేసిన హమీలను సిఎం రేవంత్‌రెడ్డి నేరవేర్చుతుండడం అభినందనీయమని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యమని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివలీల, సీనియర్ నాయకులుచంద్రప్ప, ఎస్. శ్రీనివాస్, ఎస్. సురేందర్, శివారాజ్, కిష్టప్ప, వీరన్న, రాములు, మల్కప్ప, వెంకటయ్య, నయీబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ మీదుగా హైద్రాబాద్‌కు బస్సును నడపాలి

### ..టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్

**పెద్దేముల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తాండూరు నుంచి పెద్దేముల్ మీదుగా హైద్రాబాద్‌కు బస్సును నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని టీపీసీసీమైనార్టీ కన్వీనర్ యండి, రియాజ్ అన్నారు. ఈ మేరకు గురువారం తాండూరు డిపో మేనేజర్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా యండి, రియాజ్ మాట్లాడుతూ హైద్రాబాద్‌కు పెద్దేముల్ మీదుగా బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనిఅన్నారు. అంతేగాకుండా పెద్దేముల్ మీదుగా నడిచే జహీరాబాద్ బస్సును బీదర్ వరకు పొడిగించాలని విన్నవించారు. పెద్దేముల్ చుట్టుపక్కలగ్రామాలు ప్రజలు బీదర్‌కు వెళ్ళడానికి నానా అవస్థలు పడుతున్నారని, అందుకు బీదర్‌కు బస్సును నడిపే విధంగా చూడాలని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ళ గోపాల్ ఉన్నారు.



నూతన అధ్యక్షుడిగా ప్రమాణం చేయిసున్న లక్ష్మారెడ్డి

## లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు01, ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు నూతన అధ్యక్షుడిగా పసుల లక్ష్మారెడ్డి నియమితులయ్యారు. వెల్దండ మండలం తోడేటి చెన్నారెడ్డి ఫంక్షన్ హాలులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి అధ్యక్షులుగా పదవిబాధ్యతలు స్వీకరించారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్లు ఎం. రాజగోపాల్‌రెడ్డి, చెన్నకిషన్‌రెడ్డి, జూలూరి రమేశ్‌బాబు, సందడి నరేందర్‌రెడ్డి, జూలూరి రఘు, ఫస్ట్‌వైస్ గవర్నర్ మహేంద్రకుమార్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ తిప్ప శ్రీను, జోన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిల సమక్షంలో నూతన కమిటీ పదవిబాధ్యతలు స్వీకరించారు. కాగా 2024-25 ఏడాదికిగాను నూతన అధ్యక్షునిగా పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేశ్, కోశాధికారి గుజ్జరి నర్సింహ్మా, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్‌రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎంగలి బాలకృష్ణ, పీఆర్ఓగా ఎంఏ పాష, టేమర్‌గా బండేల రామచంద్రారెడ్డి, టైల్‌ట్విస్టర్ మోహన్‌రెడ్డి, సలహాదారులుగా యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, సంపత్‌కుమార్, చంద్రశేఖర్, కరుణాకర్‌రెడ్డి, అంజయ్య, సునంద, బిక్షపతి, కండె సత్యం, చంద్రకాంత్‌రెడ్డి, రవికుమార్, సురేందర్‌రెడ్డిలు నూతన కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

## సేంద్రియ ఎరువులతో అధికదిగుబడి



రైతులతో మాట్లాడుతున్న ఏఓ అరుణకుమారి

**ఆమనగల్లు, ఆగస్టు01, ప్రభాతవార్త:** సాగులో సేంద్రీయ ఎరువుల వాడకంతో రైతన్నలు అధిక దిగుబడులు పొందవచ్చని ఆమనగల్లు వ్యవసాయాధికారిణి అరుణకుమారి అన్నారు. సాగులో ఎదురౌతున్న సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులు వెంటనే వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు స్వీకరించాలని సూచించారు. గురువారం ఆమనగల్లు మండలం శెట్టిపల్లి, జంగారెడ్డిపల్లి గ్రామాల్లో వ్యవసాయాధికారులు పర్యటించి పత్తి, మొక్కజొన్న, జొన్న వంటి పలు పంటలను పరిశీలించారు. రైతులను కలుసుకుని సాగులో అవలంబిం చవలసిన పద్ధతులు, సలహాలు, సూచనలు అందజేశారు. రైతుభీమా, రైతురుణ మాఫి వంటి వాటిని అవగాహన కల్పించారు. అక్కడక్కడ మొక్కలు ఎర్రబారిపోవ డాన్ని గుర్తించి వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో పలువురు రైతులు కట్ట పర్వతాలు, బీరయ్య, జంగయ్య, కట్ట సంతోష తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్ కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 1, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఈ నెల 4వ తేదిన జరుగనున్న బోనాల ఉత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లను చైర్మన్ బి. కొండల్ రెడ్డి గురువారం సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, నారపల్లి, యంనంపేట్, రాజీవ్ గృహకల్ప కాలనీలో బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయావార్డుల్లో ఆయా అమ్మవార్ల గుడుల ముస్తాబు చేయడం, వార్డుల్లో రోడ్ల పరిశుభ్రత, గుంతలను పూడ్చడం, వీధి లైట్ల ఏర్పాటు వంటివాటిని వార్డుల్లో తిరిగి పర్యవేక్షించినట్లు తెలిపారు. చైర్మన్ వెంబడి కమిషనర్ పి. వేమన రెడ్డి, వైస్‌చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ స్థానిక నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, రాంసింగ్ నాయక్, వెంకటేశ్, సదానందం, గోవింద్ నాయక్ తదితరులున్నారు.

## ఎస్‌సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో హర్షం

### ఎంఆర్‌పీఎస్ నాయకుల సంబురాలు



అంబేద్కర్ విగ్రహం వద్ద హర్షం వ్యక్తం చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ఎస్‌సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై ఎంఆర్‌పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యుల ధర్మాసనం షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఘట్‌కేసర్‌లో ఎంఆర్‌పీఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఎంఆర్‌పీఎస్, దళితసంఘాల నాయకులు అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రావు విగ్రహాలకు పూలదండలు వేసి ముందు బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. మంద కృష్ణమాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం విజయ తీరాలకు చేరుకుందని వికలాంగులకు పింఛన్లు, గుండెజబ్బుల పిల్లలకు ఆపరేషన్ల కోసం ఆయన పోరాంట చేశారని, మాదిగ ఉపకులాలు పొగొట్టుకున్న అమరులకు విజయం అంకితం ఎంఆర్‌పీఎస్ నాయకులు అన్నారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏనూతల నాగేశ్, నాయకులు సగ్గు శివకుమార్, మోత్కుపల్లి శ్రీనివాస్, పీబీఐ జిల్లా కన్వీనర్ మీసాల అరుణ్‌కుమార్, గంగి జగన్, మొల్గురం నరేందర్, కప్పరగళ్ల అంజనేయులు, తోక బాలయ్య, కడుపొల్ల రాజు, కడపొల్ల సుధాకర్, రవి, నర్సింగ్‌రావు, ఎల్లేశ్, బాబురావు, మీసాల రాజేశ్, రొడ్డ యాదగిరి, తిక్క సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన సర్వేయర్‌కు సన్మానం



సర్వేయర్‌ను సన్మానిస్తున్న అధికారులు

**కొడంగల్, ఆగష్టు 1ప్రభాతవార్త** కొడంగల్ తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తు బదిలీపై వెళ్తున్న మురళీధర్‌చారికి ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ నర్సిములు, ఆర్ఐ రాఘ వేందర్, సిబ్బంది గోపాల్ తదితరులు మురళీధర్‌చారీని పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు., ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని అన్నారు. కాగా సర్వేయర్ మురళీధర్ చారీ కొడంగల్ నుంచి సంగారెడ్డికి బదిలీపై వెళ్ళారు.

### ఫ్లిప్‌కార్ట్‌లో విస్తృతమైన ల్యాప్‌టాప్‌లు ఆవిష్కరణ

52దేశాల్లో ఉనికితో కన్స్యూమర్ ఎల క్ట్రానిక్స్‌లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న థామ్సన్ ఫ్లిప్‌కార్ట్‌లో వివిధ రకాల ల్యాప్‌టాప్‌లను లాంచ్‌చేయనున్నట్లు ప్రకటించింది. ఈ లాంచ్‌లో ఇంటెల్‌కోర్ఐ3 ఐ5ఐ712వ జనరేషన్ ప్రాసెసర్లు సహఇంటెల్ సెలెరాన్‌తో నడిచే విస్తృత శ్రేణిమోడళ్లు ఉన్నాయి.



శంకర్‌ను సత్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

## ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా వైస్ చైర్మన్‌గా శంకర్

**హుస్నాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా వైస్ చైర్మన్‌గా కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన చింతకింది శంకర్‌ను నియమిస్తూ ఎస్సి డిపార్ట్‌మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీచేసి సిద్దిపేటలో జరిగిన సమావేశంలో ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. కాగా శంకర్ గురువారం సముద్రాల గ్రామానికి వచ్చిన నేపథ్యంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, సంఘం గ్రామ కార్యదర్శితో కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జ్ ఆరే శరత్, గ్రామస్థులు వేల్పుల రాజయ్య, బాలయ్య తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : మున్సిపల్ చైర్‌పర్సన్



మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్ రూరల్, జూలై 23, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కను నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని 8వ వార్డులో వన మహోత్సవ్ కార్యక్రమాన్ని కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం కాలుష్యం నివారణకు మొక్కల పెంపకంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు లలిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వన మహోత్సవ ఇన్‌స్పెక్టర్ జాలిగం శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమస్యల పరిష్కారానికే 'ఛలో ఢిల్లీ'

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాలమహానాడు నాయకులు

**కోహెడ, ఆగస్టు 1, ప్రభాతవార్త :** పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం మాల మహానాడు ఆధ్వర్యంలో ఆగస్టు 7,8,9వ తేదీలలో ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్‌లో సామాజిక చైతన్య దీక్షలు నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు తెలిపారు.గురువారం రోజున కోహెడ మండలం సముద్రాల గ్రామంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్ (హలో మాల చలో ఢిల్లీ అనే వాల్ పోస్టర్)ను సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి ఆరే కిషోర్, సంఘం సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దళిత, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో నిర్వహించనున్న దీక్షలకు మాలలు, దళిత, గిరిజనులు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె శరత్, సంఘం ఉపాధ్యక్షులు ఆరే శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఆరే శ్రవణ్, సంఘ సభ్యులు ఆరే వెంకటయ్య, భారతవ్వ, పద్మ, రజిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

**కంగ్టి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగూర్(బి) గ్రామ శివారులో గల పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌చారి, క్లస్టర్ ఏఈఓ గీతలు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఏఓ మాట్లాడుతూ ఇటీవల కురుస్తు వర్షాలకు పంట పంటలో అధికంగా పెనుబంక, నల్ల దోమ, తెల్లదోమలు ఎక్కువగా అయ్యాయని వీటితో మొక్కల రసాన్ని పీల్చుకుని మొక్కలు ఎదగకుండా చేస్తుందని వారన్నారు. పత్తి పంటకు తగిన మోతాదులో అసిటమా, ఫ్రైడ్ లేక థైమాతక్సియమ్, ఇమిడా క్లోప్రేడ్‌లను పిచికారి చేయాలని సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న వ్యవసాయ అధికారులకు వెంటనే సంప్రదించి తగు సూచనలు సలహాలు తీసుకోవాలని వారు సూచించారు.

## బోరంచ నల్లపోచమ్మకు ఘనంగా బోనాలు



బోరంచలో నల్లపోచమ్మకు బోనాలను ఊరేగిస్తున్న భక్తులు

**మనూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని నల్లపోచమ్మ అమ్మవారికి గురువారం బోనాలు సమర్పించారు. గ్రామానికి చెందిన మహిళలు ఇళ్ల నుంచి బోనాలతో గ్రామంలోని ప్రధాన కూడలి వద్దకు చేరుకుని పోతురాజుల విన్యాసాలతో పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకుని ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఈఓ శివరుద్రప్ప, అర్చకులు సిద్దుస్వామి, శ్రీకాంత్‌స్వామి, నాగయ్యస్వామి, ప్రవీణ్‌స్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## బాచారంలో ఘనంగా తల్లిపాల వారోత్సం

**పాపన్నపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాచారం గ్రామంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల గురించి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంజుల వివరించారు. తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీవరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆంగన్‌వాడి టీచర్లు మంగ, సంధ్యారాణి, తల్లులు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



బాచారంలో చిన్నారికి పోషక ఆహారం అందచేస్తున్న సూపర్‌వైజర్ మంజుల

# అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటా

### కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు

**మెదక్ అర్బర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

లోక కళ్యాణార్థం కోసం వేదపండితులు పూజలు నిర్వహించడం శుభ సూచకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న బ్రాహ్మణ సంఘ భవన స్థలం వద్ద బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం అమ్మవారి అనుగ్రహం కోరి మెదక్ పట్టణ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అభిషేకం, శ్రీసూక్త లలిత సహస్రనామ పారాయణం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, నాని హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంతరావు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి ఎల్లప్పుడూ అందుబాటో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్,ఉప్పల రాజేష్, బొజ్జ పవన్, కౌన్సిలర్ నర్మద శ్రీధర్ యాదవ్, చంద్రభవన్ అశోక్, కౌన్సిలర్ షమి, శివదయాల్, మేడి మధుసూదన్, దురా ప్రసాద్, లింగం, లక్కరు శ్రీనివాస్, పద్మారావు, ఆవుల రాజిరెడ్డి, మాయ శ్రీను, శ్రీనివాస్ చౌదరి, మహేష్‌గౌడ్, సంగమేశ్వర్, గూడూరి శంకర్‌గౌడ్, మండుగుల గంగాధర్, అశోక్, లక్ష్మీణ్, గూడూరి కృష్ణ, ముత్యంగౌడ్,బాని, నాగిరెడ్డితోపాటు బ్రాహ్మణ సంఘం పెద్దలు, వేదపండితులు భాష్యం మధుసూదనచార్య, వైద్య శ్రీనివాస్, రాజు, పండిత్ రావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

**సన్మాన కార్యక్రమంలో...**

మెదక్ జిల్లా స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా యుజవన, క్రీడల అధికారిగా విధులు నిర్వహించిన ఆర్.నాగరాజును స్పోర్ట్స్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవనంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా మైనంపల్లి హన్మంతరావు పాల్గొని శాలువాతో సత్కరించారు.

**ఎగ్జిబిషన్ కమ్ సేల్ ప్రారంభం...**

మెదక్ పట్టణంలోని స్థానిక మాయా గార్డెన్స్‌లో ది చెన్నై సిల్క్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు.



డిప్యూటీ డిఎంఆండ్‌హెచ్‌ఓ సంధ్యారాణిని సన్మానిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### -మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మున్సిపాలిటీని ఆరోగ్యవంతంగా ఉంచడమే లక్ష్యంగా మున్సిపల్‌లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ డిఎంఆండ్‌హెచ్‌ఓ సంధ్యారాణి, బస్తీ దవాఖాన డాక్టర్లు సుశీల్ కుమార్, నికితలను సన్మానించారు. మున్సిపల్ ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే తమ మొదటి లక్ష్యమని చైర్మన్, వైస్ చైర్మన్‌లు సూచించారు. వైద్యులు తమ సిబ్బంది, ఆశ వర్కర్లు మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు తమ గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని, తమ ఇండ్లలోని పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమల నివారణకు ఆయా వార్డులలో ఫాగింగ్ చేయిస్తున్నామన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు వివేకానంద్, సవిత హనుమంతు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన పడేసిన వన మహోత్సవం మొక్కలు



పోచంపల్లి రహదారి పక్కలో పారేసిన వన మహోత్సవం మొక్కలు

**చౌటకూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోచంపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో రహదారి పక్కలో వన మహోత్సవంలో నాటేందుకు నర్సరీలో పెంచిన మొక్కలను పారేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. నర్సరీల నుంచి గ్రామాలకు సరఫరా చేయాల్సి మొక్కలను రోడ్డు పక్కలో పారేయడం పట్ల ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఇరువైపుల నాటేందుకు మొక్కలను రోడ్డు పక్కలో ఉంచారా, నర్సరీలో మొక్కలు ఖాళీ అయితే సరిపోతుందని అనుకుని రోడ్డు పక్కలో మొక్కలు వదిలేశారా అన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే పారేసిన మొక్కలను తొక్కుతు మూగజీవాలు సంచరించడం, మొక్కలపై నుంచి వాహనాలు తిరిగాడటంతో మొక్కలు నాటేందుకు వీలు లేకుండా పోయాయి. రోడ్డు పక్కల మొక్కలు పారేసినవారిపై చర్యలు తీసుకోవాలని, వాటిస్థానంలో మొక్కలు మొక్కలు నాటేందుకు ఉపయోగించాలని ప్రజలు అధికారులకు సూచిస్తున్నారు.

## జాతీయ రహదారిపై సిఎం దిష్టిబొమ్మ దగ్ధం



సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సబితాఇంద్రారెడ్డిపై సిఎం రేవంత్‌రెడ్డి వాఖ్యలకు నిరసనగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జహీరాబాద్ పట్టణంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సిఎం దిష్టి బొమ్మను జాతీయ రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ శాసన సభలో రేవంత్‌రెడ్డి సబితా ఇంద్రారెడ్డిపై చేసిన వాఖ్యలను ఉపసంహరించుకోవాలని, ఆడబిడ్డలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మహిళా పట్టణ అధ్యక్షురాలు మంజుల,పద్మజ, జహీరాబాద, న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్ మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మున్వార్ రవీందర్, వెంకటేశం, నర్సింలు, సొసైటీ చైర్మన్ మచ్చేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీమ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్లు అబ్దుల్లా, నాయకులు నర్సింహారెడ్డి, బొగ్గుల నరసింహాగౌడ్, ఎజాజ్ బాబా, సురేష్, శివప్పా, హీరు రాథోడ్, అమిత్‌కుమార్, వహీద్ అలీ, విజయ్ రాథోడ్ పాల్గొన్నారు.

## రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

**నిజాంపేట (ఖేడ్), ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వ్యవ సాయ అధికారి ఏఓ గ్రామస్థులు సూచించారు. గురువారం నిజాంపేట మండల పరిధిలోని నాగదర్ గ్రామంలో రైతులతో మాట్లాడుతూ నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చిన వారు రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ నెల 5వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు అధ్యక్షులు బాల్‌రెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, లచ్చుగోండ, బుజ్జినాయక్ , గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై కందిలో అవగాహన

**కంది, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు,మెడికల్ అధికారి సాయి శంకర్, మండల ప్రత్యేక అధికారి లలితా కుమారి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నేపల్లిలో బోనాలను ఊరేగిస్తున్న భక్తులు

## ఎన్నేపల్లిలో ఘనంగా బోనాల వేడుకలు

సదాశివపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎన్నేపల్లిలో గురువారం ఆషాడ మాసాన్ని పురష్కరించుకుని బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాఉ, కళాకారుల విన్యాసాల మద్య మహిళలు తలపై అందంగా అలంకరించిన బోనాలను గ్రామంలోని పురవీధుల గుండా ఆలయానికి ఊరేగింపుగా తీసుకుపోయి దుర్గమ్మ అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమానికి చేరుకున్న భక్తులకు అన్నదాన సౌకర్యం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటితో నెరవేరిన దండోరా ఉద్యమ కల

### ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర ప్రభాకర్

**కొల్చారం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** 30 ఏళ్ల దండోరా ఉద్యమ కల నేటితో నెరవేరిందని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర ప్రభాకర్ అన్నారు. గురువారం కొల్చారంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో వర్గీకరణ సమర్థనీయమని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ వెంటనే అమలు చేస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా, మానసికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మద్దతు, సహాయ సహకారాలు అందించిన అనిన వర్గాల ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం...

### ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అర్కెల ప్రవీణ్ కుమార్

**కొల్చారం, ఆగస్టు1 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అర్కెల ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం సుప్రీంకోర్టులో న్యాయమూర్తులకు బలంగా వాదనలు వినిపించి పోరాటానికి అండగా నిలిచిన న్యాయవాదులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అణగారిన వర్గాల మూడు దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని, అలుపెరుగని పోరాటయోధులు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, అనుబంధసంఘాలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం

### -బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్

**పెద్దశంకరంపేట, ఆగస్టు1 ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు పట్ల పెద్దశంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 30 సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పలుమార్లు విన్నవించడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీ దృష్ట్యా ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సాధ్యమైందని ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో సాకారమైందని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఏడుగురు సభ్యులతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వర్గీకరణపై కమీషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమీషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగాఈ రోజు వర్గీకరణకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయని వివరించారు. గత 30 సంవత్సరాలుగా వర్గీకరపై పోరాడుతున్న ప్రతి ఒక్కరూ ఈ రోజు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, అశోక్, శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, శ్రీహరి, బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్

## విద్యుత్ షాక్‌తో బర్రె మృతి

**నిజాంపేట, (ఖేడ్), ఆగస్టు 1 ప్రభాతవార్త:** కల్హేర్ మండలం అల్లీఖాన్‌పల్లి తండాలో గురువారం కరెంట్ షాక్‌తో బర్రె మృతి చెందింది. గురువారం రోజు మాదిరిగానే బర్రె ఇంటినుంచి మేతమేయడానికి శివారులోకి వెళుతుండగా ఎల్‌టీ లైన్ తగిలి బర్రె మృతి చెందింది. ఇంటి యజమాని రామవత్ దామ్లు తండ్రి సక్రియ బర్రె చనిపోవడతో తీవ్రంగా నష్టపోయాడు. దీంతో తండవాసులు వెంటర్నరీ డాక్టర్ గీతకు సమాచారం అందజేశారు. కాగా లైన్‌మెన్ కిషన్‌కు సమాచారం అందించారు. సుమారు బర్రె విలువ 95 వేల వరకు ఉంటుందని యజమాని తెలిపారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేయాలని ఆయన ప్రభుత్వానికి వేడుకుంటున్నాడు.



ఎస్ఐని సత్కరిస్తున్న నాయకులు

## ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

**అక్కన్నపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :** అక్కన్నపేట నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న విజయభాస్కర్‌ను గురువారం రామవరం బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఎఐని కలిసినవారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ లింగాల సాయన్న, తాజా మాజీ ఎంపిటిసి లింగాల శ్రీనివాస్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, గంగాధర్, సత్యనారాయణ, సంతోష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సామాజిక మాద్యమాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

**అక్కన్నపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :** విద్యార్థులు సామాజిక మాద్యమాలకు దూరంగా ఉండడంతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ విజయభాస్కర్ అన్నారు. గురువారం అక్కన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సిబ్బందితో కలసి చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మత్తుకు అలవాటుపడి జీవితాలు పాడుచేసుకుంటున్నారన్నారు. సమాజంలో జరుగుతున్న కొన్ని అవాంఛనీయ సంఘటనలు వివరిస్తూ వారికి విధించే శిక్షలు తెలియజేశారు. ముఖ్యంగా మహిళలు, బాలికల అభద్రతా బావానికి లోనుకావద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలవాలన్నారు. తనతోకాదు అనుకున్నప్పుడు 100లేదా 8712667432 నంబర్లకు సంప్రదించవచ్చున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన పోలీసులు



కంగ్టి శివారులో పంట పొలలను పరిశీలిస్తున్న సీఐ తదితరులు

**కంగ్టి, ఆగస్టు 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కంగ్టి సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ విజయ్‌కుమార్ పోలీసు బృందం కలిసి పంట పొలాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఏ పంటలు సాగు చేస్తున్నారో పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశానుసారం నిషేధిత పంటలను రైతులు పండించవద్దని గంజాయి, తదితర పంటలను పండించినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా పంట పొలాల్లో నిషేదిత పంటలు పండించినట్లు సమాచారం అందజేస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. సమాచారం అందించినవారికి రూ.25000 నగదు బహుమతి అందించడం జరుగుతుందన్నారు. సమాచారం అందించాల్సిన సెల్‌నెం. 8712656709, 8712650734, 8712656760లకు సమాచారం అందించాలని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

### -ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

**జహీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గాకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారాత్రాత్మకంగా ఉందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. 50 ఏళ్ల సుదీర్ఘ సమస్యకు సుప్రీంకోర్టు పరిష్కారం చూపిందన్నారు. ఎందరో త్యాగాలకు, పోరాటాలకు గౌరవ దక్కిందని కొనియాడారు. దళితులందరికి పండగ రోజని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నుంచే బిఆర్ఎస్ పోరాటం చేస్తున్నదని, ఉద్యమ నాయకుడికి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాడే డిమాండ్ చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తెలంగాణ మొదటి శాసన సభ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి కేంద్రానికి పంపినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం, వచ్చే నోటిఫికేషన్‌లలో విద్య, ఉద్యోగ అవకాశాల్లో యువతకు అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు కోరారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

### -మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్

**జహీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ అన్నారు. వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో దళితుల్లో ఇండ్లలో పండగ వాతావరణం నెలకొందన్నారు. ఎస్సీ వర్గీకవరణపై కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయన్నారు. మాదిగ ఉప కులాలకు సైతం రిజర్వేషన్లు అమలుచేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పలు పార్టీలు రాజకీయ ప్రయోజనల కొరకే రాజకీయంగా వర్గీకరణ అంశాన్ని వాడుకున్నాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ సమాజిక న్యాయ కోణంలో ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా స్పందిస్తూ వచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్రాలకే సుప్రి కోర్టు అధికారం ఇవ్వడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీలకు సంబంధించిన ఉప కులాల జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుందని, దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు కల్పించడం శుభపరిమాణమని మాజీ మంత్రి చంద్రశేఖర్ కొనియాడారు.

## ఎస్సీ వర్గీకరణపై తీర్పు ఆనందదాయకం

### -ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

**జహీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రిం కోర్టు వెలువరించిన తీర్పు పట్ల రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. 30 సంవత్సరాల సుదీర్ఘపోరాట ఫలితం, పోరాటాన్ని ముందుండి నడిపించిన మంద కృష్ణ మాదిగకు మాదిగలు రుణపడి ఉంటారన్నారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి నరోత్తం కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన ఆరికి జోహార్లు అర్పించారు. దేశంలో ప్రయివేటి కరణ ఎక్కువ అవుతోందని, అందుకు వాటిలో రిజర్వేషన్లు ఇవ్వాలని అందరు కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని నరోత్తం పేర్కొన్నారు.

## ఫౌండేషన్ చైర్మన్‌ను సన్మానించిన యువత

**మనూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ గుర్రపు మచ్చేందర్‌ను మండలంలోని బోరంచ గ్రామానికి చెందిన యువకులు గురువారం ఘనంగా సన్మానించారు. మచ్చేందర్ చేస్తున్న సామాజికి సేవకు యువకులు ఆకిర్సతులై నియోజవకర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆశతో యువకులు మచ్చేందర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటి మాజీ డైరెక్టర్ కమలాపూర్ మారుతి, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ భాషిత్, నారాయణఖేడ్ మండల మాజీ జడ్పీటిసి లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, సంగారెడ్డి జిల్లా జాగృతి మాజీ అధ్యక్షులు అరుణ్ రాజ్‌శేరికార్, నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డు నాయకులు శ్రీకాంత్, హర్షవర్ధన్‌రెడ్డి,శ్రీమాన్, శ్రీనివాస్, రాజేష్, రాజు, లక్ష్మణ్, సంగమేశ్, పవన్, సాయి, అరవింద్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్‌ను సన్మానిస్తున్న యువకులు